తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
11 జనవరి 2025
పేజీలు : 08



# కోటగుళ్లకు... ముక్కోటి శోభ





- స్వామివారికి ప్రత్యేక పూజలు
- పట్టు వస్త్రాలను బహుకరించిన హైదరాబాద్ వాస్తవ్యులు
- వెంకటేశ్వరుని నామాలరూపంలో గణపేశ్వరుని అలంకరణ

**గణపురం, జనవరి 10 (జనం సాక్షి ):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు ముక్కోటి ఏకాదశి శోభ సంతరించుకుంది. ధనుర్మాసం సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి నందీశ్వరుని పూజతో కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రారంభించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా హైదరాబాద్ కు చెందిన వి సుధా కనకదుర్గ వరప్రసాద్ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా స్వామివారిని వెంకటేశ్వర స్వామి నామాల రూపంలో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.



## విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**పర్వతగిరి జనవరి 10 (జనం సాక్షి) :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విస్డం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను జరుపుకున్నారు. దీనిలో భాగంగా తెలుగు ప్రజలు జరుపుకునే పండుగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమాండ్ల దేవేందర్ వివరించారు. పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు రంగవల్లి మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి, మొదటి ద్వితీయ, త్రుతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు మరియు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. విద్యార్థినిలు వివిధ రకాలైన రంగులతో, గొబ్బెమ్మలతో సంక్రాంతి విశిష్టతను తెలిపే ముగ్గులు వేయడం ఆకట్టుకుంది,పిల్లలు హరిదాసు వేషధారణతో అలరించారు. ఈ వేడుకలలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్ శ్రీనివాస్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## పైప్‌లైన్ లీకేజీకి బాగు

### జనం సాక్షి వార్తకు స్పందన

మల్హర్, జనవరి 10(జనంసాక్షి)భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల పరది లోని పెద్దతుండ్ల లో మంచి నీటి పైప్ లికేజీ కథనానికి స్పందించి మంచి నీటి వాటర్ పైప్ కు ఉన్నా నల్లా లికేజీ బాగు చేసినారు. జనంసాక్షి దిన పత్రిక కు స్థానికులు ధన్యవాదములు తెలిపారు.అనంతరం పెద్దతుండ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ వివరణ ఇస్తే నల్లా లికేజీ కి గ్రామ పంచాయతీ భాద్యత వహించదు అని అన్నారు.


పెద్దతూండ్లలో మంచినీటి పైప్ లికేజీ

## శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న కుడా చైర్మన్



**పరకాల, జనవరి 10 (జనం సాక్షి):** వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరి పై ఆ వైకుంఠ వాసుడి దివ్యాశీస్సులు ఉండాలని ప్రార్ధిస్తూ మడికొండ శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి సహిత శ్రీ సీతా రామచంద్ర, అనంత పద్మ స్వామి వార్లను వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజులు దర్శించుకొని ప్రతేక్య పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, చైర్మన్ లను వేద మంత్రాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్ లకు అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలను అందజేసి ఆశీర్వచనం చేశారు.

ఈ కార్యక్రమంలో మెట్టుగుట ఆలయ చైర్మన్ పైడిపాల రఘు చందర్, డైరెక్టర్లు, ఆలయ ఈవో శేషుభారతి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జిల్లాలో నలుగురు ఎస్ఐల బదిలీ


రమేష్


సాంబమూర్తి


సుధాకర్


తమషారెడ్డి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో నలుగురు ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ కిరణ్ ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని పలిమెల ఎస్సై తమాషా రెడ్డి కాళేశ్వరం పోలీస్ స్టేషన్ కు, భూపాలపల్లి సిసిఎస్ ఎస్సై రమేష్ పలిమెల పోలీస్ స్టేషన్ కు, భూపాలపల్లి ఫస్ట్ ఎస్సై సుధాకర్ టేకుమట్ల పోలీస్ స్టేషన్ కు, భూపాలపల్లి సిసిఎస్ ఎస్సై సాంబమూర్తి భూపాలపల్లి పోలీస్ స్టేషన్ కు ఫస్ట్ ఎస్సైగా బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

# వైకుంఠ ఏకాదశి సందర్భంగా మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు







**వరంగల్ ఎంజీఎం,జనవరి 10 (జనంసాక్షి):** శుక్రవారం ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) పర్వదినం ను పురస్కరించుకొని వరంగల్ బట్టల బజార్ లోని వేంకటేశ్వర ఆలయం లో నగర మేయర్ గుండు సుధారాణి - ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భం గా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుని మంగళకరమైన దీవెనలు నగర ప్రజలందరి పైన ఉండాలని ఆ వైకుంఠ నాథుడిని ప్రార్థించినట్లు మేయర్ తెలిపారు.

**వరంగల్ ఈస్ట్, జనవరి 10( జనం సాక్షి) :** వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రంగసాయిపేటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు అర్చనలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమానికి 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్ తో పాటు స్థానిక భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**స్టేషన్ ఘన్పూర్, జనవరి 10 , (జనం సాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానములో శుక్రవారం రోజున ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తర ద్వార దర్శనము అర్చకుల వేదమంత్రోచ్ఛరణలతో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కిరణ్మయి దంపతులు కూష్మాండ బలితో ఉత్తర ద్వారమునకు ప్రత్యేక పూజలు చేసి దర్శనము ప్రారంభం చేసినారు.ఈకార్యక్రమం ఆలయ ఈవో బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించరు.వైకుంఠ ఏకాదశి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్, శాశ్వతదాత పొట్లపల్లి శ్రీధర్ రావు, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి దంపతులు, డిపిఓ స్వరూపరాణి, డిఎంహెచ్ఓ సురేందర్ కుమార్,ఏసీపీ భీమ్ శర్మ,సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్ఐ నవీన్ కుమార్ తదితరులు ఉన్నారు.

అలాగే తాటికొండగ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా 26వ రోజున గోదాదేవి అమ్మవారి పూజలు, ఉదయం పాశురం, విన్నపం, తదితర పూజలు ఆలయ ప్రధాన అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఉత్తర ద్వారా దర్శనం, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

**మల్హర్,జనవరి 10(జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల పరిధి లోని దేవాలయలలో ఈ రోజు ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఆలయాలలో బారులు తీరారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం కావడం తో భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకొని మొక్కులు తీర్చుకున్నారు. తాడిచర్ల గ్రామం లోని వెంకటేశ్వర ఆలయంలో కుక్కుడుపు వెంకటేశ్వర్లు దంపతులు తమ గ్యాస్ ఏజెన్సీ క్యాలెండర్లు భక్తులకు పంచి పెట్టారు.ఆలయ పూజారి ప్రళహాద్ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**మరిపెడ జనవరి 10 (జనంసాక్షి) :** మరిపెడ మండలం నీలికుర్తి గోపాల మిత్ర సెంటర్ లో ,జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత గర్భకోశ వ్యాధుల రాత్రి 9 శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ శిబిరంనకు స్థానిక పశు వైద్యాధికారి డాక్టర్ . హెచ్. మనోహర్ కృష్ణ కుమార్ వి ఏ ఎస్ ఎడ్జెర్ల గారు శిబిరానికి వచ్చిన పాడి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ రైతు పశువులు ఈనిన 2 నుండి 3 నెలల లోఎదకు రాగానే ఎద లక్షణాలను గుర్తించి సరైన సమయం లో రైతులు తప్పనిసరిగా మేలు జాతి ఆడ దూడ మాత్రమే జన్మించే విధంగా లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా 90% మేలు జాతి ఆడ దూడలు పుట్టి పశువుల మంద త్వరిత గతిన అభివృద్ధి చెంది పశు పోషణ మరింత లాభసాటిగా ఉంటుందనీ, కృత్రిమ గర్భధారణ చేసిన తర్వాత 90 రోజులకి తప్పనిసరిగా చూడి నిర్ధారిత పరీక్ష చేయించుకోవాలని అన్నారు.

# చదువులతో పాటు క్రీడా సంస్కృత రంగంలో రాణించాలి



**నర్సంపేట.జనవరి 10 ( జనం సాక్షి) :** కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం వారు గురువారం హనుమ కొండలో ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహించిన యువజన ఉత్సవాలలో తమ కళాశాల విద్యార్థినిలు అత్యంత ప్రతిభ కనపర్చిన ఫోటో ఎగ్జిబిషన్ విభాగంలో తృతీయ బహుమతి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ ఈసం నారాయణ చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్లు బాలాజీ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రాజ్ సార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని అన్నారు. స్వామి వివేకానంద రచనలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయ సాధనకు విద్యార్థినిలు పాటుపడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్ మరియు అధ్యాపకులు రవీందర్ సురేష్ ప్రవీణ్ మధు శేఖర్ రాజకుమార్ లతోపాటు విద్యార్థినిలు భవ్య శ్రీ, రాధిక యమునా నవ్య తదితర విద్యార్థినిలు పాల్గొన్నారు

# ముగ్గుల పోటీలను విజయవంతం చేయండి

### గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సెక్రెటరీ గోక వినోద్ బాబు



నర్సంపేట, జనవరి 10 (జనం సాక్షి) : గత పది సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ మహిళల ఆదరాభిమానాలు చూరగొంటు అదే స్ఫూర్తితో గోక లీలావతి జ్ఞాపకార్థం పదవ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు గోక లీలావతి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు, సెక్రెటరీ గోక వినోద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా గోక వినోద్ బాబు మాట్లాడుతూ ట్రస్ట్ అధ్యక్షులు గోక రామస్వామి పర్యవేక్షణలో ఈనెల 12వ తేదీ ఆదివారం రోజున మల్లంపల్లి రోడ్డు నందుగల మినీ స్టేడియంలో భారీ ఎత్తున జబర్దస్త్ ఫేమ్ వర్ష స్పెషల్ అట్రాక్షన్ గా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి 1116 ఒక్కరికి, రెండవ బహుమతి 5116 ఇద్దరికీ, మూడవ బహుమతి 3116 ముగ్గురికి, 1116 లు ప్రత్యేక బహుమతులుగా పదిమందికి ఇవ్వనున్నట్లు గోక వినోద్ బాబు .తెలిపారు. కార్యక్రమంలో జబర్దస్త్ ఫ్రేమ్ రాకెట్ రాఘవ, వర్షతోపాటు పలువురు పాల్గొననున్నారని తెలిపారు. ఆసక్తి గల మహిళలు 919849748488 నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన అన్నారు.

# బీజెపి మండల అధ్యక్షుడిగా తడుక వినయ్ గౌడ్



**నల్లబెల్లి, జనవరి 10 (జనంసాక్షి):** నల్లబెల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన తడుక వినయ్ గౌడ్ ను రాష్ట్ర బిజెపి నాయకత్వం శుక్రవారం ఎన్నుకున్నది. గతంలో వినయ్ గౌడ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేసే మంచి గుర్తింపును పొందాడు. మండల నూతన అధ్యక్షుల నియామకంలో భాగంగా వినయ్ గౌడును ఎన్నుకున్నారు.

# పస్రా ఉన్నత పాఠశాలలో అభ్యసనాసామాగ్రి పంపిణీ



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** మండలంలోని పసర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివే విద్యార్థుల వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన 12 వేల రూపాయల విలువచేసే అభ్యసన సామాగ్రి (స్టడీ మెటీరియల్)ని ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఓ ఎస్ ఏ)ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ పుస్తకాల వితరణ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు మరియు దాత అయిన కాట్రగడ్డ సతీష్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థుల ప్రతిభాపాటవాలను వెలికి తీసేందుకు తద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎంపీసీ పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు సూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎంత కష్టపడి చదివితే అంతగా ప్రోత్సహించడానికి పూర్వ విద్యార్థుల సంఘం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బ క్రాంతికుమార్ ప్రచార కార్యదర్శి రామరాజు సభ్యులు శ్రీ సమేశ్వరరావు భిక్షు రాథోడ్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



మల్హర్, జనవరి 10(జనంసాక్షి)భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం లోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ కి ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ సెంటర్ మంజూరు కు కృషి చేసిన తెలంగాణా రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపుతూ మాజి ఎంపిపి మాలహల్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీధర్ బాబు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతు ఇంటర్ ఎగ్జామ్స్ సెంటర్ మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది అని కాలేజీ తరుపున మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మలహల్ రావు మాట్లాడుతు విద్యార్థులు ఇంటర్ ఎగ్జామ్స్ కు కాటారం పోయి ఎగ్జామ్స్ రాయడం చాలా కష్టంగా ఉండేది. దాదాపు ముప్పై కిలోమీటర్లు వెళ్లి ఎగ్జామ్స్ రాసేవారు. ఇదే విషయం ఎలక్షన్ ముందు శ్రీధర్ బాబు దృష్టికి తీసుకుపోతే ఎన్నికలలో గెలిచినా సంవత్సరం లోపు తాడిచర్ల కాలేజికి ఇంటర్ ఎగ్జామ్స్ సెంటర్ శాంక్షన్ చేపిస్తాని హామీ ఇచ్చారు. అన్నట్లు గానే హామీని నెరవేర్చినందుకు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేసే గుణం శ్రీధర్ బాబుది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య, తాజా మాజి ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, యువ కాంగ్రెస్ నాయకుడు బొబ్బిలి రాజు గౌడ్,మధుసూదన్, మాజీ ఎంపిటిసి తీర్రి సమ్మయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ తిరుపతి రావు, కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యపాకులు, విద్యార్థిని, విద్యార్థులు, పేరెంట్స్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిద్ధార్థలో ముగ్గుల పోటీలు



**చెన్నారావుపేట, జనవరి 10(జనం సాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో సంక్రాంతి పర్వదిన సందర్భంగా నేడు 11 న (శనివారం) మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరుగుతుందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో నిర్వహించే ఈ ముగ్గుల పోటీలో పాల్గొనే మహిళలకు మొదటి బహుమతి రూ.3 వేల 16, రెండవ బహుమతి రూ.2 వేల 16, మూడవ బహుమతి రూ.1016, కన్సోలేషన్ బహుమతులను ముగ్గురికి రూ.516లను అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ముగ్గుల పోటీలో పాల్గొన్న వారికి ప్రతి ఒక్కరికి బహుమతి అందించడం జరుగుతుందన్నారు.మధ్యాహ్నం 1గంటల నుండి ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరుగుతుందని ఆసక్తి గల మహిళలందరూ మధ్యాహ్నం 12 గంటల వరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

# నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించవద్దు

## పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ కమలాకర్



**గోవిందరావుపేట (జనంసాక్షి) :** సంక్రాంతి పండుగ సందర్భంగా విక్రయిస్తున్న పతంగుల విషయంలో నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజా విక్రయించవద్దని, విక్రయించిన, వినియోగించిన చట్టపరమైన చర్యలు తప్పవని పసర పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ. కమలాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు పతంగుల విక్రయ దుకాణాలను ఎస్ఐ కమలాకర్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేసి వ్యాపారస్తులకు తగు సలహాలు సూచనలు హెచ్చరికలు జారీ చేశారు. పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా పై నిషేధం విధించడం జరిగిందని, ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దానివలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. రాబోయే సంక్రాంతి పండుగ సందర్భంగా చైనా మాంజా ఎక్కువగా విక్రయించే దుకాణాలపై పోలీసులు తనిఖీలు నిర్వహించడం జరిగిందని నైలాన్, సింథటిక్ దారాలతో తయారుచేసే ఈ చైనా మాంజాలతో పర్యావరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజా వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చైనా మాంజా విక్రయాలు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని అన్నారు. చైనా మాంజాను ఉపయోగించి గాలిపటాలు ఎగరవేసే క్రమంలో ఎన్నో పక్షులు సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురవుతారు అదే క్రమంలో గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడా ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి ఈ నేపథ్యంలో చైనా మాంజా నిషేధము అని తెలిపారు. చైనా మాంజా పై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించింది. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 అమ్మిన, కొనుగోలు చేసిన నేరమే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**బెల్లంపల్లి, జనవరి 10, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి మహోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ భోగి మంటలను వెలిగించి ఉత్సవాలను ప్రారంబించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భోగి మరియు సంక్రాంతి పండగ యొక్క విశిష్టతను వివరించారు. విద్యార్థిని విద్యార్థులు వివిధ వేషధారణతో వచ్చి, గాలి పటాలను ఎగురవేసి ఆనందంలో నిమగ్నమైపోయారు. విద్యార్థిని విద్యార్థులకు రంగోలి (ముగ్గుల) పోటీలను నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈ రవి ప్రసాద్, ప్రిన్సిపాల్ యం రాజా రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విధ్యార్థులు ఆనందోత్సావాలలో పాల్గొన్నారు.

## ఫులే సుచిత్ర జొన్న రకం విత్తనాల అందజేత



**అదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలో జాతీయ ఆహార భద్రత పథకం ద్వారా ఫూలే సుచిత్ర అనే రకం జొన్న విత్తనాలను శుక్రవారం ఎంపీ నగేష్ చేతుల మీదుగా అందజేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ నగేష్ ముఖ్య అతిథిగా హాజరై రైతులకు అందజేశారు. గ్రాజ్గడ్ గ్రామం లోని అర్హులైన రైతులకు అందించారు. కిలో విత్తనం కు రూ. 30/- ప్రభుత్వం రాయితీ కల్పించగా రైతులు రూ.35/- చెల్లించి కొనుగులు చేసుకున్నారు. 4 కేజీ ల ఈ జొన్న రకం విత్తనాల సంచి ని రైతులు రూ. 140/- లు చెల్లించి పొందవచ్చు. అదే విధంగా 5 కిలోల జొన్న రకం సిఎస్వి-15 సంచిని రూ.250/- రైతులు చెల్లించి కొనుగోలు చేసుకోవచ్చు. కార్యక్రమంలో భీంపూర్ మండల వ్యసాయాధికారి వై. శ్రీనివాస్ రెడ్డి, మండలంలోని 6 క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అదికారులు కొండా వికల్, డి. శంకర్, పి. వెంకటేష్, కే. విశాల్, కే. సంగీత, కే. సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీ దూడల మల్లికార్జున్ స్వామివారి క్యాలెండర్స్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి జనవరి 10 (జనంసాక్షి) :** ప్రముఖ పుణ్య క్షేత్రం గోపనపల్లి శ్రీ దూడల మల్లికార్జున స్వామి వారి 2025 సంవత్సరం జాతర మహోత్సవాల పోస్టర్లు, క్యాలెండర్ దాతలు కూచన శ్రీనివాస్, కుడికల.సత్యనారాయణ, శ్రీరాములు, సహకారంతో కొట్టించిన పోస్టర్లు, స్టికర్లు,క్యాలెండర్స్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జటోతు శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు వెంకట్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు నాగార్జున, ఆలయ కమిటీ చైర్మన్ రాధికారాజు, కమిటి సభ్యులుగోపి రాజు. సదయ్య,నాంపల్లి అశోక్ ఎండి మహబూబ్ పాషా,రాము రవికుమార్ నాయకులు పాల్గొన్నారు.



## హెచ్ఎంపివి వైరస్ పట్ల అవగాహన సదస్సు

**నస్పూర్, జనవరి 10, (జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని పై శుక్రవారం హెచ్ఎంపివి వైరస్ పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు.హెచ్ఎంపివి వైరస్ పట్ల ఉద్యోగులందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులను త్వరగా ప్రభావితం చేస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు విధిగా మాస్కులు ధరించి,శానిటైజర్స్,సబ్బుతో తరచూ చేతులను శుభ్రపరచుకోవాలన్నారు.కరోనా వైరస్ తో పోలిస్తే హెచ్ఎంపివి వైరస్ ప్రమాదకరం కాకపోయినప్పటికీ,వైరస్ వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ తిరుపతి,రక్షణ అధికారి సంతోష్ రావు,ఫిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య,వెంటిలేషన్ ఆఫీసర్ జగదీష్ రావు, అండర్ మేనేజర్లు రవీందర్,రాము,బాలకృష్ణ, రాజు,ఇంజనీర్లు ప్రవీణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జనవరి 10 (జనం సాక్షి)** : కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రజలు జరుపుకున్నారు. కా గజ్ నగర్ పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ దేవస్థానం, శివాలయం తో పాటు, ఈస్ గాం శివాలయం, తదితర దేవాలయాల్లో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం 5 గంటల నుంచి భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు. ఏకాదశి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.

## గతంలో నకిలీ విత్తనాలు విక్రయించిన పలువురు బైండోవర్

### ఇక ముందు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**భీమిని జనవరి 10 (జనంసాక్షి)**

భీమినీ మండలంలో గతంలో నకిలీ విత్తనాలైన గ్లైసిల్ పత్తి విత్తనాలతో పాటు గ్లైపోసిట్ ద్రావణాన్ని విక్రయించిన పలువురు వ్యక్తులను శుక్రవారం భీమినీ ఎస్సై విజయ్ కుమార్ తహసిల్దార్ బికారణాదాస్ ముందు బైండోవర్ చేసి వ్యక్తిగత పూచికత్తూ పై వదిలివేసినట్లు ఎస్సై తెలిపార గతంలో నకిలీ విత్తనాల కేసులో నేరస్థులయిన షేక్ ఆంజద్ పాషా , జాడి వెంకటేష్, షేక్ జహీద్ పాషా, టాకిరే సుధాకర్ తొర్రమ్ శంకర్, పిలిపించి తాసిల్దార్ నందు హాజరు పరిచి నట్లు ఎస్సై తెలిపారు తెలంగాణ ప్రభుత్వం నిషేధించినటువంటి నకిలీ విత్తనాలైన గ్లైసిల్ పత్తి




విత్తనాలు గ్లైఫోసేట్ ద్రావణం మొదలైనవాటిని అక్రమంగా విక్రయించడాన్ని ఆపివేయాలని హెచ్చరించడం జరిగిందని ఇంకా ముందు నకిలీ పత్తి విత్తనాలు గ్లైఫోసిట్ ద్రావణం విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఇకనుండి అయినా నకిలీ విత్తనాల విక్రయాలను మానుకోవాలని సూచించారు ఎస్సై వెంట హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామి సిబ్బంది ఉన్నారు

## రెండు బైకులు ఢీ

### ఇద్దరికి తీవ్ర గాయాలు





**చెన్నారావుపేట, జనవరి 10 (జనంసాక్షి):** ఎదురెదురుగా రెండు బైకులు ఢీ: కొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి- చెన్నారావుపేట ప్రధాన రహదారిలో ఈర్య తండా సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. కోనాపురం కాల్ నాయక్ తండాకు చెందిన వసంత, ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మడిశెట్టి నవీన్ లు ఇద్దరు తమ ద్విచక్ర వాహనాల పై వస్తుండగా ప్రమాదవశాత్తు ఈర్య తండా సమీపంలోకి రాగానే రెండు వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 కు సమాచారం ఇవ్వగా చెన్నారావుపేట 108 వాహన ఈఎంటి రాజేంద్ర ప్రసాద్, పైలట్ అజీజ్ పాషాలు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాల పాలైన ఇద్దరిని చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## భాజపా మున్సిపాలిటీ అధ్యక్షుని ఎన్నిక



**రామకృష్ణాపూర్, జనవరి 10(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియలో భాగంగా క్యాతన్ పల్లి మున్సిపాలిటీకి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఠాకూర్ ధన్ సింగ్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా ఎన్నికల ఇంచార్జ్ బద్దం లింగారెడ్డి, సహ ఇంచార్జి రాజనీష్ జైన్ చేతుల మీదుగా నియామక పత్రం శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఆరుముళ్ళ పోశం, బంగారి వేణుగోపాల్ , దుర్గం అశోక్, ఎన్నికల పరిశీలకుడు మోటపలుకుల తిరుపతి, ఆర్కేపీ పట్టణ నాయకులు, జిల్లా నాయకులకు ధన్‌సింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి ఎద్దడి నివారణకు బోర్‌వెల్స్ ఏర్పాటు



**బెల్లంపల్లి, జనవరి 10 (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గంగారాం గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు బోర్ వెల్స్ వేయిస్తున్నట్లు గంగారాం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాజ్ కుమార్ తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో గంగారాం గ్రామంలో నీటి ఎద్దడి ఉన్న కుమ్మరి వాడలో రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడి కలగకుండా ముందస్తుగా బోర్ వెల్ వేయించినట్లు జాడి రాజకుమార్ తెలిపారు. నీటి ఎద్దడి నివారణకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకుండా కాలయాపన చేసిందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వంలో గంగారాం గ్రామానికి నీటి గోస తీరిందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కామెర సుధ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శ్రీరాముల దేవేందర్, ఒరేం వెంకన్న, లింగంపల్లి అంకన్న, స్వామి, స్వామి రెడ్డి, దుగుట రాజన్న, మానుగు రాజలింగు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముక్కోటి వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలు

### ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**మంచిర్యాల ప్రతినిధి జనవరి 10 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లాకేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ముక్కోటి వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం కోసం ప్రత్యేక పూజలు చేసి ఆలయంలోకి ఉత్తర ద్వారం ద్వారా భక్తులు తల్లి వచ్చారు.ఉదయం 5గంటల నుండి విశ్వనాథ ఆలయానికి భక్తులు తరలి రావడంతో దైవ దర్శనానికి గంట సమయం పట్టింది.భక్తుల తాకిడి ఉంటుందని ముందే పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. ఆలయంలోకి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు. అలాగే గోదావరి నది సమీపంలో సంగమేశ్వర స్వామి దేవాలయానికి భక్తులు తరలి వచ్చారు. ఉదయం 5



గంటల నుండి గోదావరి నదిలో పవిత్ర పుణ్య స్నానాలు ఆచరించి గోదావరి ఒడ్డున ఉన్న స్వామిని దర్శించుకోవడానికి ఉత్తర ద్వారా దేవాలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడ ఉన్న శివలింగానికి పాలభిషేకం చేశారు . అత్యంత భక్తిశ్రద్ధల మధ్య ముక్కోటి వైకుంఠ ఏకాదశి పండగను నిర్వహించనున్నారు.

## రైతుకు నష్టపరిహారం పంపిణీ



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో జనవరి 10 (జనం సాక్షి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలంలోని చీల పెల్లి గ్రామానికి చెందిన గంగుల శంకర్ కు అటవీశాఖ అధికారులు నష్టపరిహారం పంపిణీ చేశారు. గత నెలలో పులి దాడిలో గేదె మృతిచెందగా ప్రభుత్వం నుంచి రు .8 వేలు నష్టపరిహారం మంజూరు కాగా శుక్రవారం కాగజ్‌నగర్ ఎఫ్‌డిఓ బోబడి సుశాంత్, ఎఫ్ఆర్వో శశిధర్ బాబు ఈ చెక్కును పశువుల యజమానికి పంపిణీ చేశారు.

## సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన అడిషనల్ ఎస్పీ





**సారంగాపూర్ఃి, జనవరి 10(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకూడదని తెల్పినారు. అనంతరం సారంగాపూర్ మండలంలోని వైకుంఠపూర్ గ్రామంలో వీడిసి వారు ఏర్పాటు చేసిన నాలుగు సీసీ కెమెరాలను నిర్మల్ రూరల్ సిఐ రామకృష్ణ కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో , విద్యార్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు చిన్న గ్రామం అయిన వైకుంఠపూర్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు.నేరాల నియంత్రణకు, పరిశోధనకు సీసీ కెమెరాలు తమ వంతు కృషి చేస్తాయాని, ప్రతి గ్రామంలో కూడా అందరూ ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ రూరల్ సిఐ రామకృష్ణ , సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, సిబ్బంది ఆకాష్, రమణ, రాజగౌడ్ ఉన్నారు.

## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**నస్పూర్, జనవరి 10, (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లాలోని మున్నూరు కాపు బాంధవులందరూ ఈనెల 12వ తేదీన నస్పూర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించే సర్వసభ్య ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిధి భాస్కర్ రాజేశం, జిల్లా యూత్ అధ్యక్షుడు శ్రీపతి సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సమావేశానికి ఎమ్మెల్సీ దండే విఠల్,మున్నూరు కాపు సంఘం పటేల్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం,జిల్లా అధ్యక్షుడు నల్ల శంకర్,నస్పూర్ మాజీ వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు.కాబట్టి మంచిర్యాల జిల్లాలోని మున్నూరు కాపులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మందమర్రి పంచముఖి హనుమాన్, వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకొన్న సీపీ



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 10 జనం సాక్షి :** మంచిర్యాల జిల్లా మందమర్రి లోని పంచముఖి హనుమాన్ ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయానికి ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్,మంచిర్యాల డిసిపి భాస్కర్ చేరుకొని స్వామివారిని దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు అనంత ఆచార్యులు, డింగరి కృష్ణకాంత్ చార్యులు, నరసింహ శాస్త్రి చార్యులు మంత్రోచ్ఛారణ నడుమ స్వాగతం పలికి, సిపి, డిసిపిలను స్వామి వారి శేష వస్త్రాలతో ఆలయ పూజారులు, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపి శ్రీనివాస్ మాట్లాడుతూ... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అందరికి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. భక్తుల ఎలాంటి ఇబ్బంది లేకుండా దైవ దర్శనం కొరకు అన్ని ఆలయాల లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు అందరూ ప్రశాంతంగా క్యూ లైన్లు పాటిస్తూ దైవ దర్శనం చేసుకోని ప్రశాంతంగా వెళ్లాలని కోరారు. ప్రజలు అందరు ప్రశాంతంగా, సుఖసంతోషాలతో ఉండాలని, అందరికి మంచి జరగాలని, అందరిపై ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.సిపి వెంట బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశి ధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ ఉన్నారు.



## ఏఐటీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

**కాసిపేట, జనవరి 10 (జనంసాక్షి) :** మందమర్రి ఏరియాలోని కాసిపేట1 వ గని లో పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో. ఏఐటీయూసీ యూనియన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో ఏడుసార్లు జరిగిన ఎన్నికల్లో నాలుగు సార్లు గెలుపొందడం జరిగిందని గెలిపించిన కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. అలాగే గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత డిపెండెట్ల వయసు. 35సం నుండి 40 ఏళ్లకు పెంచడం జరిగిందని. కొలిండియా వలె కార్మికులకు ఇచ్చినట్టు పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ సొంత ఇంటి పతకం నూతన బొగ్గు గనుల ఏర్పాటు స్కూల్ లలో సీబీఎస్ సిలబస్ ద్వారా మెరుగైన విద్య ఇంకా ఇతర కార్మిక సమస్య లు పరిష్కరానికి కృషి చేస్తామని అన్నారు. మేనేజ్ మెంట్ తో మాట్లాడి అర్హత ఉన్న కార్మికుల కు ప్రమోషన్ లు ఇప్పించడం జరిగింది అని అన్నారు.. ఈయొక్క కార్యక్రమం లో అసిస్టెంట్ పిట్ కార్యదర్శి. వడ్డె మల్ల రాజేందర్. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ లు. రంజిత్ కుమార్., రాజన్న,అశోక్. ఏ రిలే ఇంచార్జి, లింగన్న, నాగేశ్వరావు, బల్లెం శ్రీనివాస్, రఘురామ్. హరీష్. తిరుపతి.రాజేందర్ మరియు ఇతర నాయకులు కార్మికులు పాల్గొన్నారు

## అధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**బోథ్ జనవరి 10(జనంసాక్షి) :** అధ్యాత్మికత మానసిక ప్రశాంతతకు మార్గమని బోథ్ శాసన సభ్యులు జాదవ్ అనిల్, అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్ అన్నారు.శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా మండల కేంద్రములోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి హాజరు అయి భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మికత,క్రమశిక్షణ నిజాయితీగా జీవించడానికి అలవాటును నేర్పిస్తుంది అన్నారు.ప్రతి వ్యక్తి భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు.కార్యక్రమంలో తుల శ్రీనివాస్,రాథోడ్ సజన్, రవీందర్, ప్రశాంత్,రాజేశ్వర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సొనలలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని సొనల మండల కేంద్రంలోని రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం చుట్టూ గోవింద నమస్మరణ తో భక్తులు ప్రదిక్షణలు చేసి ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు.

## తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



**బోథ్ జనవరి 10(జనంసాక్షి) :** మండలంలోని పట్నపూర్ గ్రామ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో 30 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి అదిలాబాద్ ఎంపీ గొడెం నగేష్,బోథ్ ఎంఎల్ఏ జాదవ్ అనిల్ శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.విద్యార్థుల సౌకర్యార్థం అదనపు గదుల నిర్మిస్తున్నామన్నారు, ప్రైవేట్ పాఠశాలల ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసతుల కల్పన కు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి,మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్,సురేందర్,ప్రశాంత్, రాజేశ్వర్,నారాయణ,సుగుణ ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి

**బోథ్ జనవరి 10(జనంసాక్షి) :** మన ఊరు మనబడి లో భాగంగా మండలంలోని కౌట(బి) ప్రభుత్వ పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణాన్ని తిరిగి నిధులు మంజూరు చేయించి బాగు చేయడానికి కృషి చేస్తానని నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అబ్దుల్ రఫ్ తెలియజేశారు. శుక్రవారం సెక్టోరియల్ అధికారి నారాయణతో కలిసి పాఠశాలను సందర్శించారు. అనంతరం మధ్యాహ్న భోజనం నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అలాగే భోజనశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడుతూ పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. వీరి వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వశిష్ట ఇంపల్స్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నిర్మల్ బ్యూరో, జనవరి10 (జనంసాక్షి) :** పట్టణంలోని వశిష్ట ఇంపల్స్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థిని విద్యార్థులు భోగి పండ్లు పోయడం ,గాలిపటాలు ఎగురవేయడం, రంగోలి పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని భవిషత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు .అనంతరం రంగోలి పోటీల్లో గెలుపొందిన విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దేవిదాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాల కలయికే సంక్రాంతి

### కురిసిన భోగి పండ్లు మురిసిన శ్రీ అక్షర చిన్నారులు



**ముధోల్, జనవరి 10 (జనం సాక్షి)** మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ అక్షర పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం పాఠశాల ఆవరణలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాల కలయికే సంక్రాంతి అని మన సంప్రదాయాలకతీతంగా పండగలు జరుపుకుంటే అందులో ఆనందమే వేరు అని అన్నారు. పండగల విశిష్టత సాంప్రదాయాలు సంస్కృతి గురించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించడం కోసమే ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చక్కటి సాంప్రదాయ దుస్తులలో వచ్చి ముగ్గుల పోటీలలో పాల్గొని పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారని అన్నారు. పలువురు విద్యార్థులు హరిదాసుల వేషధారణతో సాంప్రదాయ నృత్యాలతో ఆలరించారని, పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఎడ్ల బండి తయారు చేసి భోగిమంటలను కాచుకుంటూ పాఠశాలలోని ఉపాధ్యాయులు చిన్నారుల పై భోగి పండ్లను పోయడంతో చిన్నారులు ఆనందంగా మురిసిపోయారని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు భజన, ముగ్గుల పోటీలు, పతంగులు ఎగరవేయడంలో వారి యొక్క ఆనందాలు మాటల్లో చెప్పలేని విధంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఏడవ తరగతిలోని తెలుగు సబ్జెక్టులోని "సీత ఇష్టాలు" అనే పాఠ్యాంశంలో భాగంగా విద్యార్థులే బుర్రకతను వివరించడం అందరిని ఆకట్టుకుంది. ఆంగ్ల మాధ్య మములో చదువుతున్న విద్యార్థులు తెలుగులో ధారాళంగా బుర్రకథను వివరించడం అభినందనీయమని, తెలుగు సంస్కృతిని మరిచిపోయే ఈ రోజుల్లో ఆంగ్ల మాధ్యమంలో చదివిన తెలుగుని మరువలేమనే సందేశాన్ని విద్యార్థులు ఇవ్వడం ఎంతో సంతోషకరమైన విషయం. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోవింద నామ స్మరణతో కిటకిటలాడిన దేవరకోట



**నిర్మల్ బ్యూరో, జనవరి10 (జనంసాక్షి):** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని దేవరకోట లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అత్యంత ఘనంగా వైకుంఠ ఏకాదశి పండుగను నిర్వహించారు.ఉదయం నాలుగు గంటలకే స్వామివారికి పంచామృత అభిషేకాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉత్తర ద్వారా ప్రవేశం నుండి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దర్శనాన్ని తిలకించడానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు.ఉదయం 5 గంటలకు శేష వాహనంపై శ్రీదేవి,భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను ఆలయ తిరువీధులలో ఘనంగా నిర్వహించారు.ఉదయం నుండె భక్తులు స్వామివారి దర్శనాని కొరకై బారులు తీరారు.భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవాదాయ శాఖ,ఆలయ కమిటీ చైర్మన్ కొండ శ్రీనివాస్ పాలకమండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. అంగరంగ వైభవంగా సాగిన వైకుంఠ ఏకాదశి పండుగ జిల్లాలో కన్నుల విందుగా సాగింది. ఆలయం వెలుపల భక్తులను అలరింప చేయడానికి విద్యార్థులు వివిధ నృత్యాలు, భక్తి పాటలు,అలరింపజేశాయి. భజన బృందం భక్తి పాటలతో అందరిని ముగ్ధులు చేశారు.




## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన రితీష్ రాథోడ్

**కడెం, జనవరి 10 (జనంసాక్షి) :** కడెం మండలంలోని గంగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ జ్ఞాపకార్ధంగా క్రికెట్ టోర్నమెంట్ ని బాణావత్ దేవిదాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నిర్మించడం జరిగింది.ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు రితీష్ రాథోడ్ హాజరై ఈ క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించారు.ఇందులో మొదటి రోజున గంగపూర్ వర్సెస్ పెంబి జట్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కశవేని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ చక్రపాణి,మాజీ ఎంపిటిసి దాసు, మాజీ సర్పంచ్ చంద్రవస్ తో పాటు క్రీడాకారులు, యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు



**నిర్మల్ రూరల్,జనవరి10 (జనంసాక్షి) :** స్థానిక విజయ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో బాలికలు వేసిన ముగ్గులు పోషకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గాలిపటాలను తయారుచేసి, ఎగురవేసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం చైర్మన్ నల్ల ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించడం వలన వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటాయని, వ్యవసాయ దారులు పండించిన పంటలన్నీ ఇంటికి చేరుకోవడం వలన రైతులందరూ ఉత్సాహంతో ఈ సంక్రాంతి పండుగను జరుపుకుంటామని తెలిపారు. విద్యాలయం వైస్ ప్రెసిడెంట్ అంబారాణి మాట్లాడుతూ మహిళలందరూ పండగ రోజు ఇంటి ముందర సంక్రాంతి ముగ్గులను గొబ్బెమ్మలతో అలంకరించి, సంక్రాంతి నోములు నోచుకుంటారు. దీని కారణంగా మహిళలలో ఐకమత్యం పెరుగుతుందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు వేసినటువంటి ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అంబరాణి, విద్యాలయం ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిరం విజయలక్ష్మి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం కరెస్పాండెంట్ మంచిరాల నాగభూషణం , ట్రెజరర్ ఆడెపు సుధాకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆమెడ కిషన్ , ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## రెండవసారి మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్ యాదవ్



**కడెం, జనవరి 10 (జనంసాక్షి) :** కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామానికి చెందిన కాశవేని శ్రీనివాస్ యాదవ్ నీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా సంస్థ గత ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గురువారం రోజున నియమించారు. రెండవసారి మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం రోజున పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు







మల్హర్, జనవరి 10(జనంసాక్షి) భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం లోని పెద్దతూండ్ల గ్రామం లోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లో శుక్రవారం రోజున విద్యార్థినులకు సంక్రాతి పండుగ సందర్భంగా ముందస్తు గా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలిచినా వారికీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అందజేశారు.

నడికూడ, జనవరి 10 (జనం సాక్షి) : నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ముగ్గుల పోటీలో పాల్గొన్న తల్లులకు గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ తన సొంత డబ్బుతో మహిళలకు బహుమతులుగా చీరలను ఇచ్చారు. ప్రథమ బహుమతి ముస్కె స్రవంతి, ద్వితీయ బహుమతి నవీన, తృతీయ బహుమతి గరిడే సోనీ అందుకున్నారు.

చెన్నారావుపేట, జనవరి 10 (జనం సాక్షి): మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రంగవల్లులు, పతంగుల పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు.

మరిపెడ జనవరి 10 (జనంసాక్షి) : మరిపెడ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో ముందస్తుగా తెలుగు వారి పెద్ద పండుగ అయిన సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆటస్థలంలో గాలిపటాల పోటీలు నిర్వహించారు. తదుపరి గాలిపటాల ఎగరవేతలో ప్రథమ బహుమతి రాకేష్, ద్వితీయ బహుమతి ఆఫ్రిద్, తృతీయ బహుమతి రెహమాన్ అలాగే ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి అనూష శరణ్య, ద్వితీయ బహుమతి సాయి ప్రసన్న మానస, ఆఫ్రీన్ నందిని లకు తృతీయ బహుమతి ప్రదానం చేశారు.

చిట్యాల జనవరి 10 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని ఆదర్శ, కేజీబీవీ పాఠశాల కళాశాల, అలాగే నైన్ పాక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. హరిదాసు వేషధారణ, తీపి వంటకాలు, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు ,బసవన్నలు, పతంగుల విన్యాసాలు పిల్లల ఆటపాటలతో ఉల్లాసంగా విద్యార్థులను ఆకట్టుకు న్నాయి. అనంతరం ప్రథమ, ద్వితీయ స్థానాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేసారు. సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందజేయడమే లక్ష్యంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ కోడెపాక రఘుపతి, ఆదర్శ పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు, నైన్ పాక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాముకుంట్ల తిరుపతి పేర్కొన్నారు.

## భాజాపా మండలాధ్యక్షునిగా బండి శ్రీను



రేగొండ,జనవరి 10(జనం సాక్షి): బిజెపి నూతన మండల అధ్యక్షునిగా మండలంలోని దుంపిల్లపల్లె గ్రామానికి చెందిన బండి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండి శ్రీను మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి తన ఎన్నికకు సహకరించిన నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య,బిజెపి ఎన్నికల విభాగం రాష్ట్ర అధికారి లక్ష్మణ నారాయణ,జిల్లా అధికారి కౌడగంటి రమేష్,మండల ఇన్చార్జి నగపురి రాజమౌళి,జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పొలసాని తిరుపతిరావు,గన్ రెడ్డి లింగారెడ్డి,దయ్యాల కిరణ్,సుంకరి మనోహర్,సత్తెనపల్లి శ్రీధర్, శ్రీరాముల సంతోష్,గుర్రం రమేష్, నూతి శంకర్,కేతిరి రాజిరెడ్డి, తోట రమేష్,నీరటి రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



బచ్చన్నపేట డిసెంబర్ 10 ( జనం సాక్షి) : తెలంగాణ రాష్ట్ర కారోబర్ మరియు పంచాయతీ సిబ్బంది అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం ఎంపీడీవో మల్లికార్జున్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం తహసిల్ కార్యాలయంలో. గ్రామపంచాయతీ కార్యాలయంలో క్యాలెండర్లు అందించడం అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కాళ్ల ప్రభాకర్. జిల్లా ఇంచార్జ్ తేలు కంటి మురళి. జిల్లా నాయకులు కొమురెల్లి శ్రీనివాస్. గొల్లపల్లి బాబు గౌడ్. ఎంపీడీవో కార్యాలయ ఉద్యోగులు పంకజ. కృష్ణకుమారి. నితిన్. పంచాయతీ కార్యదర్శులు దేవి ప్రసాద్. వెంకటాచారి. మోకు కవిత భరత్ కుమార్. చక్రధర. ప్రవల్లిక. సురేష్. రాజిరెడ్డి భానుచందర్. మండల నాయకులు కొండా లలిత. ముక్క నాగయ్య. దయాకర్. కిష్టయ్య. గోపాల్.పాల్గొన్నారు. అదేవిధంగా తహసిల్ కార్యాలయంలో డీటీ ఫణి కిషోర్. ఆర్ ఐ శ్రీనివాస్. సీనియర్ అసిస్టెంట్ యాకన్న. కాంగ్రెస్ నాయకులు గిద్దల రమేష్. తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థికి రూ.5 వేల ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జనవరి 10 (జనం సాక్షి): విద్యార్థికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని పాపయ్యపేట జిల్లా పరిషత్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వెంకటేష్ తల్లి వెంకటమ్మ కొద్దిరోజుల క్రితం మృతి చెందింది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం రూ. 5 వేలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, ఉపాధ్యాయులు వెంకటరమణ, కృష్ణమూర్తి, హరీష్, మధుబాబు, షాహిదా, బిక్షపతి, నరసింహ రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంఘమిత్ర కాలేజ్ డే సెలబ్రేషన్



భూపాలపల్లి, జనవరి 10 (జనం సాక్షి) : మంచి అలవాట్ల ను అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని భూపాలపల్లి ఎస్పై సుధాకర్ అన్నారు. శుక్రవారం భూపాలపల్లి పట్టణంలోని మంజునగర్ ఏఎస్ఆర్ గార్డెన్ లో భూపాలపల్లి సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపాల్ హరికృష్ణ ఆధ్వర్యంలో కాలేజ్ సెలబ్రేషన్ డే ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైకియాట్రిస్ట్ మురళీధర్ భూపాల్ పల్లి ఎస్సైలు సుధాకర్ రెడ్డి, గీత హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే వరకు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ మంచి అలవాటులను అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాట్సాప్ లో వచ్చే తెలియని లింకులను ఓపెన్ చేసి సైబర్ నేరాల బారిన పడవద్దని, ఇబ్బందులకు ఎవరైనా గురిచేస్తే పోలీస్ స్టేషన్ సంప్రదించవచ్చని, ఫ్రెండ్లీగా మీ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ మొగిలి, రాజేష్, నరేందర్, నరేష్, ఆనంద్, ప్రవీణ్, రవీందర్, రాజు, రంజిత్, మమత, అనూష, స్వర్ణలత, శేఖర్, సురేష్ పాల్గొన్నారు.

# యువజన ఉత్సవాలలో నెల్లికుదురు విద్యార్థుల ప్రతిభ

- విజేతలకు అభినందనలు తెల్పిన స్థానిక ఎస్పై చిర్రా రమేష్ బాబు





నెల్లికుదురు, జనవరి 10(జనం సాక్షి) : కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం నాడు ఉమ్మడి వరంగల్ స్థాయిలో యువజన ఉత్సవాలు జరిగాయి. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వాలంటీర్లు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ ల నుండి బహుమతులతో పాటు ప్రశంసలను అందుకున్నారు. జూనియర్ విభాగంలో దేశభక్తి గేయ రచనలో ప్రథమ బహుమతి జి. మాధవి, డిబేట్ లో బి. నవీన్, జి. అనిత, సోలో సాంగ్ విభాగంలో పి.యశ్వంత్ ద్వితీయ బహుమతి, పోస్టర్ పెయింటింగ్ లో సి హెచ్. నరేందర్, గ్రూప్ డ్యాన్స్ లో వైష్ణవి, సభిల, కావ్యశ్రీ, సుస్మిత, శృతి, కల్పన లు తృతీయ బహుమతి, ఎగ్జిబిషన్ లో శ్రావణి, నవ్య, సోమ్మన్న లు ప్రథమ బహుమతిని అందుకున్నారు. బహుమతులు అందుకున్న విజేతలను శుక్రవారంనాడు కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రశంసలను కురిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్సై చిర్రా రమేష్ బాబు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రథమ కనపర్చాలని వాలంటీర్లకు సూచించారు. అధ్యాపకులు చెప్పే విషయాలను జాగ్రత్తగా విని వాటిని వైఫల్యం లేకుండా ఆచరణలో పెట్టాలన్నారు. త్వరలో జరిగే యూనివర్సిటీ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి కళాశాలకు మరియు నెల్లికుదురు మండలానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు దగ్గర ఉండడంతో విద్యార్థులు క్షణికావేశానికి లోనుకాకుండా ఆత్మస్థైర్యంతో పాఠ్యాంశాలను అభ్యసించాలని కోరారు. ఉమ్మడి వరంగల్ స్థాయిలో జరిగిన యువజన ఉత్సవాలలో బహుమతులు గెలుపొందిన వాలంటీర్లను, ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్, అధ్యాపకుడు మహేందర్ ను ఇన్చార్జి ప్రిన్సిపల్ ,అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బండి శ్రీనివాస్ ,కవిరాజ్ ,మహేందర్, నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు, యాకన్న ,సతీషు బాబు, సుధాకర్, రామ్మూర్తి, సుభాష్, శ్రీనివాస్, గౌరీ శంకర్, లక్ష్మణ్, ప్రదీప్, సైదా ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకిచ్చిన హామీలు అమలు చేయాలి

- బిజెపి కిసాన్ మోర్చా డిమాండ్

నడికూడ, జనవరి10 (జనం సాక్షి): తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సింగవేన రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున నడికూడ తహసీల్దార్ నాగరాజు కు రైతుల పక్షాన మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని, అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడుస్తున్న 50 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని అన్నారు. కమిటీలతో కాలయాపన లేకుండా ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా ఎకరానికి 15000 రూపాయల చొప్పున నిధులు వెంటనే విడుదల చేయాలని, కౌలు రైతులకు రైతు భరోసాను వర్తింపజేయాలని, వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలను వెంటనే చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని, మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా వ్యవసాయ ఉత్పత్తుల అన్నింటికీ బోనస్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనెల కోటేశ్వర్, పర్నెం మల్లారెడ్డి, కోడెపాక కుమారస్వామి, మార్త అనిల్, తలగంప సమ్మయ్య, వీరస్వామి, పోషాలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగోలి పోటీలు







**ఏటూరునాగారం, జనవరి 10(జనంసాక్షి) :** ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగోలి ( ముగ్గుల) పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు 'మెహందీ బ్రైడల్ ఆర్ట్ కాంపిటీషన్స్' నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలను గురించి కళాశాల ప్రిన్సిపల్ డా బి రేణుక ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా, డి నవీన్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సిహెచ్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

**పరకాల, జనవరి 10 (జనం సాక్షి):** పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కే సంపత్ కుమార్,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి సర్దార్, అధ్యాపకులు మాధవి లత, పద్మ, రమాదేవి ,భవాని, తిరుమల, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెద్దవంగర జనవరి 10(జనం సాక్షి) :** మండల కేంద్రంలోఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలో విద్యార్థులు గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బుధారపు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

**గణపురం, జనవరి 10 (జనం సాక్షి) :** గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరిస్తూ ముగ్గుల పోటీలు, పతంగుల ఎగురవేశారు. ముగ్గుల పోటీలో పతంగుల ఎగరవేతలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా గుమ్మడి శ్రీదేవి



**చిట్యాల జనవరి 10 (జనంసాక్షి) :** జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా మండల కేంద్రానికి చెందిన గుమ్మడి శ్రీదేవిని రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొని, పార్టీ బలోపేతానికి కృషి చేసినందుకు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా గుమ్మడి శ్రీదేవి ఈ సందర్భంగా మంత్రివర్యులు దుదెళ్ల శ్రీధర్ బాబు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి ,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌కు గ్యాస్ స్టవ్, మిక్సీ బహూకరణ

- చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి...



**చెన్నారావుపేట, జనవరి 10 (జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ కు చెన్నారావుపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి గ్యాస్ స్టవ్, మిక్సీని బహుకరించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు తొగరు చెన్నారెడ్డి తన తల్లిదండ్రులు తొగరు విజయ- గోవర్ధన్ రెడ్డిల జ్ఞాపకార్థం గ్యాస్ స్టవ్, మిక్సీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బాలికల హాస్టల్ ఇన్చార్జి, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, స్రవంతి, ఏఎన్ఎం రోజా, స్థానిక కాంగ్రెస్ నాయకులు బుర్రి మోహన్, వంగపండ్ల చిన్న రాజు, మండల భాస్కర్, మేడి సుధాకర్, మిల్కూరి అశోక్ రెడ్డి, మల్లాడి వీరారెడ్డి, భేతి రజాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు డిక్లరేషన్ ను అమలు చేయాలి

**పరకాల, జనవరి 10 (జనం సాక్షి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశానుసారం రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పరకాల తహసిల్దార్ కు మెమోరాండం అందచేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మో మండల అధ్యక్షుడు ఆకుల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, ఆర్ పి జయంతులాల్, మార్త బిక్షపతి, గాజుల నిరంజన్, మార్త రాజభద్రయ్య, తిరుపతి, భాస్కరాచారి, మాచవేన బాబు, రవి, పల్లెబోయిన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు





**గణపురం,జనవరి 10 ( జనం సాక్షి):** గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్, దూలం కుమారస్వామి గౌడ్ ల ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఊరుగొండ ఉప్పలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు పాఠశాల ప్రాంగణంలో వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి. సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, శాకీరాబేగం, రాంబాబు, రమేష్, శ్రీనివాస్, హేమలత, ముస్తాఖ్, దేవేందర్, సత్యనారాయణ, సదానందం, పీడీ సరత, కే కుమారస్వామి జి దేవేంద్ర కే జలందర్ ఎం శ్రీధర్ జి స్వర్ణలత డి చంద్రమౌళి సుస్మిత లు పాల్గొన్నారు.

**పర్వతగిరి జనవరి 10 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం బూరుగుమల్ల పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ లకు ముగ్గుల పోటీలు, పాటల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించి ప్రైజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీనివాస్, టీచర్లు జగదీశ్వరి, కళ్యాణి, మధుసూదన్ చంద్రభాను, రజని, పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్లబెల్లి, జనవరి 10 (జనం సాక్షి):** మండలంలోని నాగరాజు పల్లె గ్రామ శివారు పంతులుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఫోటోలతో కూడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రామ్మూర్తి అధ్యక్షతన ఎంపీడీవో నర్సింహ మూర్తి, ఎంఈఓ వసంతం చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సింహ మూర్తి మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఫోటోలతో కూడిన క్యాలెండర్ ను తయారు చేయించి ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమని కొనియాడారు. పాఠశాలలో నూతన ఉపాధ్యాయుడిగా నియమితులై మొదటి వేతనంతో క్యాలెండర్స్ ను అందజేసిన రాజన్ బాబును ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి, ఉపాధ్యాయుడు ఉడుత రాజేందర్, ఆసం చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల నవోదయలో సీటు సాధించాలి

- ఎంట్రన్స్ టెస్ట్ పరీక్షల బుక్స్ పంపిణీ చేసిన సిఐ బాబురావు




**కొత్తగూడ జనవరి 10 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి ఎంపీపీఎస్ పాఠశాలలో నాలుగు,ఐదవ తరగతి విద్యార్థులకు గురుకులం, నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ బుక్స్ పంపిణీ చేసిన గూడూరు సిఐ బాబురావు అనంతరం సెకండరీ పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు రానున్న పోటీ పరీక్షల్లో 10/10 మెరుగైన ఫలితాలు రాబట్టాలంటే విద్యార్థులు వీలైనంత హోం వర్క్ చేయాలి. సబ్జెక్టును ఇష్టంతో చదవాలి. మొబైల్ టీవీ లకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ రమాదేవి, స్థానిక కొత్తగూడ ఎస్సై కుశకుమార్,గంగారం ఎస్సై రవికుమార్ బానోత్ రూప్ సింగ్, వల్లెపు రంజిత్ లు పాల్గొన్నారు.

## నవీన్ రావ్ ఎంపిక పట్ల బిజెపి శ్రేణుల హర్షం



**గణపురం , జనవరి 10 (జనం సాక్షి):** గణపురం మండల బిజెపి అధ్యక్షులుగా ఊర నవీన్ రావు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి శ్రేణులు శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి , జిల్లా సభ్యత్వ కన్వీనర్ జన్నే మొగిలి పాల్గొని నూతనంగా ఎన్నికైన నవీన్ రావు ను ఘనంగా సన్మానించారు. అనంతరం బాణాసంచా కాల్చి వేడుకలు నిర్వహించారు.

## ఉరుసు దర్గా వద్ద అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటుకు స్థల పరిశీలన



**వరంగల్ ఈస్ట్, జనవరి 10 (జనం సాక్షి) :** రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ అండర్ రైల్వే గేట్ లోని ఉరుసు దర్గా సమీపంలో అన్నపూర్ణ క్యాంటీన్ ఏర్పాటు విషయమై శుక్రవారం వరంగల్ నగర పాలక సంస్థ సిఎంహెచ్వో రాజారెడ్డి , ఎంహెచ్ఓ రాజేష్, ఉరుసు దర్గా పీఠాధిపతి నవీద్ బాబా స్థలాన్ని పరిశీలించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు గడ్డం యుగంధర్ అభ్యర్థన మేరకు కొండా సురేఖ ఉరుసు దర్గా వద్ద అన్నపూర్ణ క్యాంటీన్ (5 రూపాయలకే భోజనం ) మంజూరు అయ్యేలా చేయడం ఇక్కడ పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. అయితే త్వరలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నపూర్ణ క్యాంటీన్ ను ప్రారంభించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం యుగంధర్ గౌడ్, మాశుక్ , గిరిధర్, రాజు, వసీం మరియు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా బీజేపీ అధ్యక్ష పదవి కోసం వినతి



**ఏటూరు నాగారం, జనవరి 10(జనంసాక్షి) :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత ములుగు జిల్లా బీజేపీ అధ్యక్ష పదవి కోసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి ని, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీజేపీ ములుగు జిల్లా ఇంచార్జి డా పెసర్ విజయచందర్ ని కలిసి బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది అదేవిదంగా ఆదివాసీ దళిత బహుజన వర్గాలలో పార్టీ అభివృద్ధి కావాలంటే ఒక్క అవకాశం రాష్ట్ర పార్టీ నాయకులు జిల్లా మండల బూతు అధ్యక్షులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అదేవిదంగా జిల్లా అధ్యక్షులు గా ఒక్క అవకాశం ఇస్తే ప్రతిపక్ష పార్టీ నాయకునిగా అధికారపార్టీ చేస్తున్నా అవినీతి అక్రమాలను ఎండగట్టి ప్రజల సమస్యల పైనా పోరాడి బీజేపీ పార్టీనీ బలోపేతం చేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లి ములుగు గడ్డ పైనా స్థానిక ఎన్నికల్లో గెలిచి జెండా ఎగరెస్తామని అన్నారు.

## దహన సంస్కారాలకు ఆర్థిక సాయం



**భూపాలపల్లి, జనవరి 10 (జనం సాక్షి) :** భూపాలపల్లి ఏరియా సింగరేణి ఉద్యోగి గురువారం నాడు మర్రి కృష్ణ కిషోర్ వయసు 35 ఇంటి నుండి బయటకు వెళ్లి అనుమానాస్పద మృతి చెందడం జరిగింది. వివరాల్లోకి వెళ్తే కేటీకే -5 గని లో ఎలక్ట్రికల్ సూపర్వైజర్ గా పనిచేస్తున్నాడు. వారికి సింగరేణి యాజమాన్యం తరుపున దాహన సంస్కారాల నిమిత్తం 5000/- రూపాయలు వెల్ఫేర్ ఆఫీసర్ ఎలిగేటి సందీప్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ పొన్నాల నారాయణ మూర్తి, టెక్నికల్ సబ్ కమిటీ సెక్రటరీ రవి కుమార్, క్లరికల్ కమిటీ ఇంచార్జి బోగ రమేష్ తదితరులు అందచేశారు.